తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
08 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 251
పేజీలు: 8
వెల రూ.5.00

Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna

## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి



**తరంగాలు/ ఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో క్లిప్‌లో రాష్ట్రపతి ముర్ము మెట్రోలో ప్రయాణిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. రాష్ట్రపతి ముర్ము మెట్రో రైల్లోని సీటుపై కూర్చుని అధికారులతో నవ్వుతూ మాట్లాడటం కనిపిస్తుంది. ముర్ము ముందు సీట్లో మరో వ్యక్తి కూర్చుని ఆమె ఫోటో తీయడం కూడా వీడియోలో కనిపిస్తుంది. ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము తన సెక్యూరిటీ గార్డులతో కలిసి ఈ వీడియోలో కనిపించారు. ముర్ము చుట్టూ పెద్ద సంఖ్యలో భద్రతా అధికారులు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు నిలబడి ఉన్నారు. మెట్రో నిర్వహణ, కార్యకలాపాల గురించి డీఎంఆర్‌సీ ఉన్నతాధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వివరిస్తున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అలాగే ఆమె మెట్రో అధికారులను కూడా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ ప్రజల రోజువారీ అనుభవాలను తెలుసుకునేందుకు మిగతాది 2లో

# ఉత్తరం, దక్షిణం పేరుతో ప్రజల్ని విడదీస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్‌కు 40 సీట్లు దాటవని దీదీ చెప్పింది
- పత్రికా స్వేచ్ఛను కాంగ్రెస్ మంటగలిపిస్తుంది
- ప్రధాని నరేంద్ర మోదీ



**తరంగాలు/ న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ రాజ్యసభలో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీకి పశ్చిమ బెంగాల్ నుంచి ఛాలెంజ్ వచ్చిందన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా దాటవని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారని, మీ పార్టీ ఆ 40 సీట్లను కాపాడుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే నేత చాలా సుదీర్ఘంగా మాట్లాడారని, అంత సమయం ఆయన ఎలా మాట్లాడారని ఆలోచించానన్నారు. ఇద్దరు కమాండర్లు లేరని, దాన్ని ఆయన అడ్వాంటేజ్ తీసుకున్నట్లు గుర్తించానన్నారు. అయిసా మౌకా ఫిర్ కహా మిలేగా అన్న పాట రీతిలో ఖర్గే మాట్లాడారని విమర్శిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. పత్రికా స్వేచ్ఛను కాంగ్రెస్ మంటగిలిపిందన్నారు. ఉత్తరం, దక్షిణం పేరుతో ప్రజల్ని విడదీస్తోందన్నారు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్ కారణం అయ్యిందన్నారు. ఫెడరలిజం గురించి కాంగ్రెస్ పార్టీ ప్రవచనాలు చెబుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ స్థాయిలో భారత భూభాగాన్ని శత్రు దేశాలకు కాంగ్రెస్ పార్టీ అప్పగించిందని విమర్శించారు.



## అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దాడి

**చికాగో:** అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడికి పాల్పడ్డారు. సయ్యద్ మజాహిర్ ఆలీ అనే హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి చికాగోలోని ఇండియన్ వెస్లీయన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. విద్యార్థిపై నలుగురు దుండగులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముక్కు, నోటిపై సయ్యద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన సయ్యద్ మజాహిర్ ఆలీ.. తనని కాపాడాలంటూ ఇండియన్ ఎంబసీ అధికారులకి ఫోన్ చేశాడు. హైదరాబాద్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సైతం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ దృష్టికి కుటుంబం తీసికెళ్లింది. తమ కుమారుడిని కాపాడాలంటూ సయ్యద్ మజాహిర్ ఆలీ కుటుంబ సభ్యులు కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# వచ్చే సమ్మర్‌లో త్రాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు

- జీహెచ్‌ఎంసీలో రెవెన్యూ పెంచుకోవడానికి ప్రత్యేక పాలసీలు
- మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకుంటాం
- అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచన
- మంత్రి పొన్నం ప్రభాకర్



**తరంగాలు/ హైదరాబాద్ :** జీహెచ్‌ఎంసీలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించామని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్‌ఎంసీ రివ్యూ మీటింగ్ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ అభివృద్ధిపై ప్రభుత్వం సానుకూలంగా మిగతాది 2లో



## రంగంలోకి బ్రదర్ అనిల్

- బలవంతుడిని ఓడించడానికి దేవుడు ఎప్పుడూ బలహీనులను ఎంచుకుంటాడు
- సంచలనం రేపుతున్న బ్రదర్ అనిల్ వ్యాఖ్యలు

**తరంగాలు/ అమరావతి:** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల భర్త, క్రైస్తవ మత ప్రచారకుడు బ్రదర్ అనిల్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం మిగతాది2లో



## తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలి

- తరంగాలు క్యాలెండర్ ను ఆవిష్కరించిన భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి

**తరంగాలు/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో:** ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలని భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి మిగతాది 2లో

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.750 కోట్లు

- వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు
- ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుంటుంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తరంగాలు/ హైదరాబాద్:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతు న్నాయన్నారు. ఎయిర్‌పోర్ట్ మిగతాది 2లో

# బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజాపక్షమే

- బీఆర్ఎస్‌కు ఉద్యమాలు, అరెస్టులు కొత్తేమి కాదు
- అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగరాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని గుర్తు చేశారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



**తరంగాలు/ జనగామ:** జనగామ అంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అమితమైన ప్రేమ అని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు. రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని.. కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను మిగతాది 2లో

## ఎన్ని పార్టీలు కలిసొచ్చిన వైసీపీకి నష్టం లేదు

- దేశంలోనే అత్యంత డర్టీ పొలిటీషియన్ చంద్రబాబు
- 2014లో ఉన్న పరిస్థితులు వేరు ఇప్పుడు వేరు
- కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రాష్ట్రంలో బలం లేదు
- మంత్రి, నగరి ఎమ్మెల్యే రోజా



**తరంగాలు/ అమరావతి :** నిన్నటిదాకా టీడీపీ, జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తాయని అనుకుంటే ఇప్పుడు బీజేపీ కూడా పొత్తుక సై అన్నట్లు తెలుస్తోంది. ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే 2014 ఎన్నికల నాటి సీన్ రిపీట్ అవుతుందని ఆయా పార్టీల అభిమానులు విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ మంత్రి, నగరి ఎమ్మెల్యే

మిగతాది 2లో

జాతీయ దిన పత్రిక తరంగాలు
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
గురువారం, 08-02-2024

## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి

– మొదటి పేజీ తరువాయి

రాష్ట్రపతి ముర్ము ఈ మేరకు మెట్రోలో ప్రయాణించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీ మెట్రోలో ప్రయాణించే ముందు భారీ భద్రత మధ్య సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం డీఎంఆర్‌సీ అధికారుల నుంచి మెట్రో నిర్వహణపై సమాచారం తెలుసుకుని, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్‌లోనే మెట్రో ఎక్కి ప్రయాణించారు. మెట్రో లైన్లు, వాటి కార్యకలాపాల గురించిన పూర్తి సమాచారాన్ని మ్యాప్‌ల ద్వారా రాష్ట్రపతికి డీఎంఆర్‌సీ అధికారులు అందించారు. రాజధానిలోని ఏయే ప్రాంతాల్లో మెట్రో కార్యకలాపాలు ఏయే లైన్లలో కొనసాగుతున్నాయో తెలియజేశారు.

## వచ్చే సమ్మర్‌లో త్రాగునీటి సమస్య లేకుండా ఏర్పాట్లు

– మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు. వచ్చే సమ్మర్ లో నీటి ఎద్దడికి ఎలాంటి సమస్య లేదన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జీహెచ్ఎంసీలో రెవెన్యూ పెంచుకోవ డానికి ప్రత్యేక పాలసీతో ముందుకు వెళ్ళబోతున్నామ న్నారు. మూసీ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలుగకుం డా చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు. అర్బన్ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం తీసుకునే ఆలోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో తమకు ఎలాంటి విబేధాలు లేవని అభివృద్ధిలో కేంద్రాన్ని కలుపు కొని వెళ్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై రోజూ వారీగా సమీక్షలు ఉంటాయని సమస్యలపై రిపోర్ట్ తయారీ ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సూచన చేశామన్నారు. అప్పులు – ఆస్తులు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం తరహాలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. జీహెచఎంసీ సమస్యలపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌లపై త్వరలోనే ప్రభుత్వం పాలసీ ప్రకటన చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.750 కోట్లు

– మొదటి పేజీ తరువాయి

తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుం టుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగం గా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.

## రంగంలోకి బ్రదర్ అనిల్

– మొదటి పేజీ తరువాయి

కృష్ణనిపాలెంలో పాస్టర్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మరి కొద్దిరోజుల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ అధిష్టానం షర్మిలను ఏపీకి చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాస్టర్ల సమావేశంలో అనిల్ మాట్లాడుతూ 'బలవంతుడిని ఓడించడానికి దేవుడు ఎప్పుడూ బలహీనులను ఎంచుకుంటాడని' వ్యాఖ్యానించారు. దేవుని రాజ్యం రావాలని ప్రజలను భూమి మీదకు పంపించాడని అన్నారు. తాను రాజకీయం గురించి మాట్లాడడం లేదని దేవుడు తనకు ఉన్నతమైన పిలుపునిచ్చాడని పేర్కొన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో వైఎస్ జగన్ ప్రభుత్వం రావాలని షర్మిల, ఆమె భర్త బ్రదర్ అనిల్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సభలు, సమావేశాలు నిర్వహించారు. నాటి ఎన్నికల్లో వైసీపీ 175 సీట్లలో 151 సీట్లల్లో గెలుపొంది ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత కుటుంబంలో మనస్పర్థాలు రావడంతో షర్మిల జగన్‌కు దూరంగా ఉంటూ తెలంగాణలో వైస్సార్‌టీపీ పార్టీ పెట్టి ప్రచారం చేశారు.

## బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజాపక్షమే

– మొదటి పేజీ తరువాయి

కూడా కట్ చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్ధాలు చెబుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీస్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు.

## ఎన్ని పార్టీలు కలిసొచ్చిన వైసీపీకి నష్టం లేదు

– మొదటి పేజీ తరువాయి

స్పందించారు. ఎన్ని పార్టీలు పొత్తు పెట్టుకున్నప్పటికీ 2014 ఫలితాలు మళ్లీ రిపీట్ కానే కావని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థితులు వేరు ఇప్పుడు వేరు అని వివరించారు. అప్పుడు రాష్ట్ర విభజన జరగడంతో పాలనలో అనుభవం ఉన్న నాయకుడు అని చంద్రబాబును ప్రజలు గెలిపించారని అన్నారు. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ చరిష్మా కూడా చంద్రబాబుకు కలిసి వచ్చిందని పేర్కొన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. అందుకే చంద్రబాబు ఎన్ని పార్టీలను కలుపుకున్నా ఫలితం ఉండదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో బీజేపీకి బలం లేదని గుర్తు చేశారు. ఈ సమయంలో చంద్రబాబుతో కలిస్తే బీజేపీకే మైనస్ అని అభిప్రాయపడ్డారు. దేశంలోనే అత్యంత డర్టీ పొలిటీషియన్ చంద్రబాబు అని విమర్శించారు. ఏపీలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వైసీపీకి జరిగే నష్టమేమవీ లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎం జగన్‌ను మంచి చేసే నాయకుడిగా నమ్ముతున్నారని తెలిపారు.

# ప్రయాణికులు ఎక్కువ.. బస్సులు తక్కువ..!

- విద్యార్థులకు తప్పని తిప్పలు
- కొన్ని రూట్ల నుంచి నేరుగా బస్సు సౌకర్యం లేక విద్యార్థుల, ప్రయాణికులు అవస్థలు
- ఉదయం, సాయంత్రం వేళల్లో కిక్కిరిసిన బస్సుల్లో ప్రయాణం
- విద్యార్థుల అవసరాలను ఆర్టీసీ నామమాత్రంగానే తీరుస్తోందనే ఫిర్యాదులు
- బస్సుల సంఖ్యను పెంచాలంటున్న విద్యార్థులు, ప్రయాణికులు



**తరంగాలు/ హైదరాబాద్:** అరకొర బస్సులు.. ఉదయం, సాయంత్రం వేళల్లో కిక్కిరిసిన బస్సుల్లో విద్యార్థుల ఫీట్లు.. నేరుగా బస్సు సౌకర్యం లేక పక్క గ్రామాలకు వెళ్లి లేదా ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించాల్సిన దుస్థితి. ప్రయాణించే వారు ఎక్కువగా ఉండడం, బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఉదయం, సాయంత్రం వేళల్లో అయితే కిక్కిరిసిన బస్సుల్లో విద్యార్థులు ప్రమాదం అని తెలిసినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ఫుట్బోర్డు ప్రయాణాలు చేస్తుంటారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**– యాచారం – కందుకూరు రూట్లో అంతే సంగతి**

కరోనా ముందు ప్రతి గంటకో ట్రిప్పు ఇరువైపులా నడిపేవారు. కరోనా తరువాత గ్రామాల్లో ఉదయం, సాయంత్రం రెండేసి ట్రిప్పులు మాత్రం నడుపుతున్నారు. ఇప్పుడు ఉదయం సాయంత్రం బస్సులతోనే సరి పెట్టుకోవాల్సి వస్తోంది. తక్కువ మంది ప్రయాణికులతో బస్సులు నడపడం భారమవుతోందని అధికారులు చెబుతున్నారు.

**– విద్యార్థులకు తిప్పలు**

గ్రామాల్లో విద్యార్థుల అవసరాలను ఆర్టీసీ నామమాత్రంగానే తీరుస్తోందనే ఫిర్యాదులు ఉన్నాయి. సాగర్ రహదారిపై ఆయా బస్టాపుల వద్ద బస్సు దిగి ఆటోలు, కాలినడకన గ్రామాలకు వెళ్తున్నారు. విద్యార్థులకు అనుకూలంగా బస్సులు లేక నానా కష్టాలు పడుతూ ఇళ్లకు చేరుతున్నారు. మేడిపల్లి మీదుగా సరికొండ వెళ్లే బస్సును సాయంత్రం నుంచి మధ్యాహ్నానికి సమయపాలన మార్చడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. యాచారం నుండి కందుకురు వైపు వెళ్లే దారిలో ఉన్న గ్రామాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ఇతరులు బస్సులేక కాలినడకన లేదా ప్రైవేట్ వాహనాలకు అదనపు డబ్బులు ఇచ్చి వెళ్లాల్సి వస్తోంది. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# అమెరికాలో భారత సంతతి విద్యార్థులపై దాడులు

- తాజాగా మరో ఘటన
- నెల రోజుల్లో ఐదో ఘటన.. అక్కడ ఏం జరుగుతోంది?
- మన పిల్లలకు అక్కడ రక్షణ ఉందా..?
- ఇప్పటికీ తెలియరాని కారణాలు

**డెస్క్:** గత నెల రోజులుగా అక్కడ చదువుకుంటున్న భారత సంతతి విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతుండటం కలకలం రేపుతోంది. తాజాగా మరో ఘటన చోటుచేసుకోవడంతో చర్చణీయాంశంగా మారింది. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని పర్డ్యూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చదువుతున్న సమీర్ కామత్ (23) అనే భారత సంతతి విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. విలియమ్స్‌పోర్ట్‌లోని 3300 నార్త్ వారెన్ కౌంటీ రోడ్ 50 వెస్ట్‌లోని క్రోస్ గ్రోవ్ నేచర్ ప్రిజర్వ్ వద్ద సోమవారం సాయంత్రం అతని మృతదేహం లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. సమీర్‌కు అమెరికా పౌరసత్వం ఉంది. గతేడాది ఆగస్టులో అతను మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. ఈ ఏడాది పర్డ్యూ యూనివర్సిటీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరల్ డిగ్రీని అభ్యసిస్తున్నాడు. అతడి మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. మంగళవారం సమీర్ మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు. ఫోరెన్సిక్ పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాతే దీనిపై స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి భారత సంతతికి చెందిన విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారు. సమీర్‌తో కలిపి ఈ ఏడాదిలో మొత్తం ఐదో ఘటన కావడం గమనార్హం.



పర్డ్యూ యూనివర్సిటీలో చదువుతున్న మరో భారత సంతతి విద్యార్థి నీల్ ఆచార్య కూడా ఇటీవల ఇదే విధంగా అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. కంప్యూటర్ సైన్స్ మరియు డేటా సైన్స్ చదువుతున్న నీల్ ఆచార్య కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయాడు. ఆ తర్వాత అదే క్యాంపస్‌లో శవమై కనిపించాడు. దీంతో పోలీసులు అతని మృతదేహం స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గతవారం ఒహియోలో భారత-అమెరికన్ విద్యార్థి శ్రేయాస్‌రెడ్డి బెనిగేరి మరణించాడు. సిన్సినాటిలోని లిండ్నర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో విద్యార్థిగా ఉన్నాడు. అలాగే జనవరి 16న అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని లిథోనియాలో 25 ఏళ్ల భారతీయ విద్యార్థి వివేక్ సైనీ ఓ వ్యక్తి చేతిలో దారుణంగా హత్యకు గురయ్యాడు. జనవరి 20న అకుల్ ధావన్ అనే 18 ఏళ్ల భారతీయ-అమెరికన్ విద్యార్థి ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం సమీపంలోని భవనం వెనుక వరండాలో శవమై కనిపించాడు.

## తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలి



– మొదటి పేజీ తరువాయి

ఆకాంక్షించారు. బుధవారం తరంగాలు దినపత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో దామల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, ఏజెన్సీ దళిత ప్రజా పోరాట జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు లతో కలిసి భద్రాచలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ నాగరాజు రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తరంగాలు దినపత్రిక చైర్మన్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో దామల సత్యనారాయణ సమక్షంలో ఎస్ఐ మధు ప్రసాద్ తో కలిసి భద్రాచలం సీఐ నాగరాజు రెడ్డి తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. నిజాలు నిర్భయంగా, నిస్సంకోచంగా వార్త కథనాలు రాస్తూ .. అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతున్న తరంగాలు దినపత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మధు ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజ్, ఏజెన్సీ దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుయ్యల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి బాబూ మోహన్ రాజీనామా

- తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ఆవేదన
- తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న బీజేపీ నాయకులు
- వరంగల్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న బాబూమోహన్




**తరంగాలు/ హైదరాబాద్:** తెలంగాణలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబూ మోహన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కోసం తాను చాలా కష్టపడి పనిచేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నికల్లో తిరిగి ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ నేతలు కొందరు తనను అవమానించారని ఆరోపించారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలందించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపారు. జీవితంలో కచ్చితంగా ఒక్కసారైనా అక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుస్తానని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. మీడియా సమావేశం సందర్భంగా వేరే పార్టీలో చేరతారా..? అని ప్రశ్నించగా.. దానిపై ఇంకా ఆలోచించలేదని బాబూ మోహన్ సమాధానం ఇచ్చారు. కాగా, బాబూమోహన్ వరంగల్ ఎంపీ టికెట్‌ను ఆశించారు.

## సర్వదర్శనానికి 8 గంటల సమయం



**తరంగాలు/తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకు నేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తులతో నాలుగు కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 64,345 మంది భక్తులు దర్శించుకోగా 20,788 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.71 కోట్లు వచ్చిందని తెలిపారు.

# ఆ చరిత్రహీనులకు కారాగారమే నివాసం కావాలి

- ప్రజాస్వామిక సంస్కృతి లేకుంటే దుర్భాషలకు కొదువెక్కడిది?
- అధికారమే శాశ్వతమని బెదిరించే అహంకార ధోరణి ఏనాడైనా మట్టిలో కలవాల్సిందే
- బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి కోర్టు అడ్డుకట్ట వేయాలి
- బీఆర్ఎస్ నాయకుల బెదిరింపు దూర్భాషల పైన కోర్టు సుమోటోగా స్వీకరించాలి
- సామాజిక రాజకీయ విశ్లేషణ : వడ్డేపల్లి మల్లేశం




**డెస్క్:** ఒక ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్కృతిని గౌరవించి, మానవ హక్కులను ప్రేమించి, ప్రజలను పాలనలో భాగస్వాములను చేసుకోగలిగినప్పుడు, ప్రజలను బానిసలుగా కాకుండా యజమానులుగా భావించినప్పుడు మాత్రమే ఆ ప్రభుత్వం ప్రజాస్వామిక ప్రభుత్వం అవుతుంది. గత 10ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ మానవహక్కులను కాలరాశి, ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కి, మంత్రులు శాసనసభ్యులు మేధావులు ఉద్యమకారులకు కూడా ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకుండా కంచెలు నిర్మించి, ప్రజా సంబంధాలను కొల్లగొట్టి, ఫామ్ హౌస్ ప్రగతి భవన్ లకు మాత్రమే పరిమితమై ప్రజలను యాచకులుగా దిగజార్చిన చరిత్ర ప్రభుత్వానికి ఉన్నది. తెలంగాణ రాష్ట్రం తమ వల్లనే ఏర్పడినది అనే అహంకారం దీనికి పెద్ద మూలం . ముందుగా తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమ పార్టీ అనే విషయాన్ని మరిచిపోవాలి. తెలంగాణ సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ ప్రక్రియ కొనసాగించినది కానీ మేధావులు, విశ్లేషకులు, కవులు, కళాకారులు, సబ్బండవర్ణాలు, అనే ఉద్యమకారులు మాత్రమే తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్నారని అందరం గ్రహించాలి. టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుగా తన వల్ల తెలంగాణ వచ్చింది అనే వాదన నుండి బయటపడాలి.

టిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగేళ్లు పరిపాలించిన తర్వాత ఎన్నో ఆకాంక్షలతో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వానికి కొంత సమయం అవసరం అని ఆనాడు ఉద్యమకారులు ప్రజలు మేధావులు అంగీకరించినారు. ఏనాడు కూడా ప్రశ్నించకుండా, బెదిరించకుండా ,విమర్శించకుండా, మద్దతిస్తూ సహకరిస్తూ సబ్బండ వర్ణాలు కేసీఆర్ ప్రభుత్వాన్ని మా ప్రభుత్వం అని కళ్ళల్లో పెట్టుకుని కాపాడుకున్నారు. ఇక ప్రతిపక్షాలు కూడా కొంతకాలం వరకూ వేచి ఉండి ఆ తర్వాత మాత్రమే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, ముఖ్యమంత్రి దళితున్ని చేస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం, దళితులకు మూడెకరాల భూమి అంటూ రక రకాల వాగ్దానాలు చేసే , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ఎక్కడ కూడా నిర్మించక, ప్రభుత్వ ఆస్తులను కొలగొట్టి ప్రతి నియోజకవర్గంలో కూడా శాసనసభ్యులు అక్రమాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం చూసి చూడనట్లు ఊరుకునేది. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్వయంగా లక్ష కోట్ల అవినీతి పాల్పడినట్లు నేటి ముఖ్యమంత్రి ఆనాటి పీసీసీ రేవంత్ రెడ్డి చేసిన విమర్శ మనకు ప్రత్యక్ష ఉదాహరణ. పేరుకు తెలంగాణ ఆకాంక్షల మేరకు పనిచేస్తున్నట్లుగా ప్రకటించినప్పటికీ కుటుంబ పరిపాలనను ఈ దేశంలో పకడ్బందీగా విస్తరించుకున్న ఏకైక కుటు ంబంగా కేసీఆర్ను ప్రపంచ నిపుణులు వర్ణిస్తున్నారు అంటే వాళ్ల పనితీరు ఏ రకంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు దాని పర్యవసానంగానే ఎన్నికల సందర్భంలో మేధావులు కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని అవినీతి అక్రమార్జ నపైన ప్రజల్లో బహిరంగంగా చర్చ చేసిన విషయం తెలుసు.

**అయినా తగ్గని టిఆర్ఎస్ అహంకారం**

ఇటీవల జరిగిన పార్లమెంటు అసెంబ్లీ సెగ్మెంట్ల సమీక్ష సమావేశాలలో మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ హద్దు అదుపు లేకుండా ప్రజాస్వామిక విలువలను కాలరాచి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని ఖాత ర్ చేయకుండా అగౌరవపరిచే విధంగా వందలసార్లు మాట్లాడిన విషయం మనందరికీ తెలిసిందే. తాను మాత్రమే ముఖ్యమంత్రి కానీ ఎదుటి వాళ్ళు ఆ స్థానంలో కూర్చుంటే ముఖ్యమంత్రి కాదు అనే అహంకార ధోరణి టిఆర్ఎస్ పార్టీ విడనాడాలి. నిర్మాణాత్మక సూచనలతో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని కొనసాగించడానికి విలువైనటువంటి సూచనలు చేయాలి. కానీ ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి, ప్రజా జీవితాన్ని ఆర్థిక విధ్వంసంలోకి నెట్టి , ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ప్రకృతి గుట్టల విధ్వంసాన్ని యదేచ్ఛగా కొనసాగించి, పంట పండించని భూములకు కూడా రైతుబంధును కట్టబెట్టి ,అమెరికా లాంటి ఇతర దేశాలలో ఉన్న వారి జేబుల్లో లక్షలాది రూపాయలను ముట్ట చెప్పిన అవినీతి టిఆర్ఎస్ ప్రభుత్వముది. వీరీ పైన ఇప్పటికే న్యాయ విచారణ జరగాల్సి ఉన్నది కుటుంబ సభ్యులందరి పైన అనేక ఆరోపణలు ఉన్నవేళ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి దోషులుగా తేల్చి కటకటాల్లోకి నెట్టి నష్టపరిహారాన్ని రాబట్టి ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి .ఇది చరిత్రాత్మకంగా నిలిచిపోవలసిన అంశం.


**టిఆర్ఎస్ నాయకుల బెదిరింపు దూర్భాషల పైన కోర్టు సుమోటోగా స్వీకరించాలి**

అధికారానికి వచ్చి రెండు రోజులు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బెదిరించడం ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పటికీ రెండు నెలలు కావస్తున్న ప్రతిరోజు అహంకారపూరితంగా ఇష్టం ఉన్న రీతిలో దుర్భాషలాడుతూ ముఖ్యమంత్రి ప్రభుత్వం అనే గౌరవ మర్యాదలు లేకుండా మాట్లాడమంటే ప్రజలను ఓటర్లను అవమానపరచడమే అవుతుంది. అనేక ఆటంకాలు కల్పిస్తున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ పైన ముఖ్యమంత్రి కొన్ని పరుష పదాలను వాడి హెచ్చరించినప్పుడు దానిని ఖండించే పద్ధతి లోపల అందరూ నాయకులు ఇష్టమున్నట్టుగా మాట్లాడడంతో పాటు మంచిర్యాలలో మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ ముఖ్యమంత్రిని చెప్పుతో కొడతా అని పదేపదే చెప్పులు తీసి సభలో ప్రదర్శించిన తీరు గర్హనీయం.టిఆర్ఎస్ పార్టీకి ,ఆ నాయకులకు, నాయకత్వం వహించిన మాజీ ముఖ్యమంత్రికి దుర్భాషలాడే సంస్కృతి ఉన్న కారణంగానే గతంలో బిజెపి కేంద్ర ప్రభుత్వంతో అనేక వివాదాలు కొనసాగిన విషయం తెలుసు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్న నాడు కాంగ్రెస్ ఏనాడు కూడా ఈ రకమైనటువంటి పదజాలాన్ని బెదిరింపులను ఆదేశాలను ఇవ్వలేదు.

ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సందర్భాలలో విలేకరులను, రాజకీయ నాయకులను, కష్టాన్ని చెప్పుకోవడానికి వచ్చినటువంటి ప్రజలను, కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రిని, కేంద్రమంత్రిని ప్రతి ఒక్కరిని కూడా ఇష్టం ఉన్నట్టుగా మాట్లాడిన తీరును ట్రోలింగ్లలో గనుక చూడగలిగితే అంతకుమించిన అవమానం లేదు. కేంద్ర మంత్రులను రండ అనడం, వాడు వీడు, దద్దమ్మలు అనడంతో పాటు రాష్ట్రానికి ప్రధానమంత్రి వచ్చిన ఏ సందర్భంలో కూడా గౌరవించని కలవని ఒక ముఖ్యమంత్రి ఉన్నాడంటే అతడు కేసీఆర్ మాత్రమే. ఇంతటి ప్రజాస్వామిక వ్యతిరేక లక్షణాలు కలిగి ఉండి ఇష్టం ఉన్నట్లుగా అహంకారపూరితంగా దౌర్జన్యపూరితంగా అధికారంలో ఉన్నప్పుడు, అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్న నేడు కూడా ప్రభుత్వాన్ని గౌరవించకుండా మాట్లాడమంటే తమ గోతినే థామే తవ్వుకోవడమనీ ప్రజలు గమనిస్తున్నారు . బాల్క సుమన్ చెప్పు చూపించిన సంఘటనకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాసంఘాలు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున నిరసన తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. చట్టం తన పని తాను చేసుకు పోతుంది కచ్చితంగా బోనులో నిలబెడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నది కనుక చిన్న ఆలోచన చేయలేని సందర్భంలో కఠిన చర్యలు తీసుకోలేక పోతున్నది. కానీ ఈ విషయంలో చాలామంది ప్రజలు మేధావులు వెంటనే తెలంగాణ ద్రోహులు అయినటువంటి టిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరిపై విచారణకు డిమాండ్ చేయాలి. మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన అవినీతిపైన ఇప్పటికీ ఒక్కసారి కూడా మాజీ ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం అవివేకం. సిబిఐ, సి ఐ డి, ఇ డి వంటి సంస్థల ద్వారా విచారణ జరిపించి అహంకారానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర హైకోర్టు కూడా రాష్ట్రంలో జరుగుతున్నటువంటి దుర్భాషల ధోరణిని, ప్రభుత్వాన్ని అగౌరవపరిచే పద్ధతిని ,మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల అవినీతిపైన సుమోటోగా స్వీకరించి ఈ రాష్ట్రాన్ని అప్పుల నుండి అరాచక వాదుల నుండి కాపాడవలసిన అవసరం చాలా ఉన్నది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మానవ హక్కులు ,పౌర హక్కులు ,ప్రజాసానిక విలువలు, కొట్లాడే శక్తులకు అనుమతిస్తూ మేధావులు యొక్క సలహాలతో పాలనాపరమైన సంస్కరణలు కొనసాగుతూ ఉంటే తట్టుకోలేని టిఆర్ఎస్ పార్టీలోనే నలుగురైదుగురు నాయకులు బరితెగించి మాట్లాడుతున్నారంటే రేపు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అంతకుమించిన పరాభవాన్ని చవిచూస్తారని చెప్పక తప్పదు. ప్రజలు కూడా టిఆర్ఎస్ పార్టీ గత విధానాన్ని, పాలనా విధానాన్ని, ప్రస్తుత అహంకారపూరిత దౌర్జన్యాలను ఎండ కట్టడం ద్వారా చెక్ పెట్టాలి. టిఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రయాణానికి గో రి కట్టాల్సిన అవసరం ఆసన్నమైనది. ఇక చట్టం తన పని తాను చేసుకు పో వాలి నేరస్థులను మాత్రం శిక్షించకుండా ఉంటే ప్రజలు ఊరుకోవడానికి సిద్ధంగా లేరు అని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలి.



# భర్తను చంపేందుకు స్కెచ్ వేసిన ఫేస్ బుక్ ప్రేమ



- కుట్రను భగ్నం చేసిన పోలీసులు
- దారిలో కాపు కాసి వేట కొడవళ్లతో హతామార్చాలనుకున్న నిందితుడు అరెస్ట్

**డెస్క్:** వివాహేతర సంబంధాలు హత్యలకు దారితీస్తున్నాయి. ప్రేయసి కోసం భార్యను, ప్రియుడికోసం భర్తను, లేదంటే పిల్లలను దారుణంగా హతమార్చుతున్నారు. ఇటీవల ఇలాంటి ఎన్నో ఘటనలు చూశాం. తాజాగా ఓ మహిళ ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తనే హత్య చేయించాలనుకుంది.ప్రియురాలి భర్తను హత్య చేసేందుకు వేట కొడవలి పట్టుకొని తిరుగుతున్న ప్రియుడిని అరెస్ట్ చేసి హత్య కుట్రను భగ్నం చేశారు తాడిపత్రి పోలీసులు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తాడిపత్రిలోని ఆర్ డిటి కాలనీకి చెందిన సౌభాగ్య, నాగరాజు భార్యభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఇటీవల సౌభాగ్యకు ఫేస్‌బుక్‌లో భాస్కర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు.ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారి, వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో ఓరోజు తన ప్రియుడిని భర్త నాగరాజుకు పరిచయం చేసింది. ఈ క్రమంలో తన భార్యతో భాస్కర్ చనువుగా ఉండటం చూసాడు నాగరాజు.దీంతో భార్యభర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయడానికి ప్లాన్ చేసింది సౌభాగ్య. ప్రతిరోజూ ఉదయం నాగరాజు సిగరెట్ల కోసం దగ్గర్లోని బంకు దగ్గరకు వెళ్తుంటాడు. ఇదే అదనుగా అతన్ని హతామార్చాలనుకున్న భాస్కర్ వేట కొడవలి తీసుకొని దారిలో కాపుకాసాడు. స్థానికులనుంచి సమాచారం అందుకున్న తాడిపత్రి రూరల్ సీఐ లక్ష్మీకాంత రెడ్డి తన సిబ్బందితో అక్కడికి చేరుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనివద్దనుంచి వేటకొడవలిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భార్య మరణం తట్టుకోలేక భర్త మృతి

- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు



**తరంగాలు/ నర్సింహులపేట:** భార్య చనిపోవడంతో తట్టుకోలేక ఐదు రోజుల్లో భర్త మృతిచెందిన విషాదకర సంఘటన బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మందుల సోమక్క (60) ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. భార్య చనిపోయిన విషయాన్ని తట్టుకోలేక భర్త లింగయ్య(68) మృతిచెందాడు. భార్యభర్తలు ఇద్దరు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వైఎస్ జగన్, చంద్రబాబుకు షర్మిల లేఖ



**తరంగాలు/అమరావతి :** పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదాపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రత్యేక లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలపై స్పందించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా, విశాఖ కేంద్రంగా నూతన రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు, కడపలో ఉక్క కర్మాగారం, కొత్త రాజధాని నగర నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా అందరం కలిసి డిమాండ్ చేయాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించాలని పేర్కొన్నారు. మరోసారి ప్రజల గొంతుకగా రాష్ట్ర ప్రయోజనాల కోసం వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో కలిసి పోరాడుదామని కోరారు. అధికార, ప్రతిపక్షాలన్నీ ఏకమై రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని అన్ని పార్టీలకు విజప్తి చేస్తున్నట్లు రాసుకొచ్చారు. నాడు తెలంగాణ ఏర్పాటులో భాగంగా విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగకుండా అభివృద్ధి, పునర్నిర్మాణం అత్యంత వేగంగా జరగాలనే ఉద్దేశ్యంతో ఈ లేఖను రాస్తున్నట్లు తెలిపారు.

# పచ్చదనం పెంపు పనులు నిరంతరం కొనసాగాలి

- అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**తరంగాలు/హైదరాబాద్ :** పచ్చదనం పెంపు పనులు నిరంతరం కొనసాగించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సచివాలయంలోని తన కార్యాలయంలో హరితనిధి విరాళాలు, ఖర్చుల పై అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హరిత నిధి కేటాయింపులు, ఖర్చుల వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. పూర్తయిన పనుల ఆడిట్ నివేదికలు పునఃపరిశీలించాలని సూచించారు. కాగా, 2021 నుంచి హరిత నిధికి రూ.69.21 కోట్ల విరాళాలు, రూ.43 కోట్ల మేర పనులు మంజూరు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
గురువారం, 08-02-2024

## స్పెషల్ సమ్మరీ రీసన్ సజావుగా చేపట్టాలి

- **ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు చీఫ్ రేషన్ అధికారిణి,బి.బాల మాయాదేవి**

**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**




స్పెషల్ సమ్మరి రివిజన్-2024 ప్రక్రియను సజావుగా చేప ట్టాలని ఖమ్మం జిల్లా ఎలక్టోరల్ రోల్ పరి శీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి బి. బాల మా యాదేవి అన్నారు. మం గళవారం షెడ్యూల్ ప్రకారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 5 నియోజక వర్గాలలోని దరఖాస్తుల ఫైళ్లను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలోనే సాధారణ ప్రసవాల సంఖ్య అధికం

- **డాక్టర్ దుర్గాభవాని**



**పినపాక-తరంగాలు**

ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని, సాధారణ ప్రసవాలకే ఎక్కువ అవకాశం ఉంటుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని అన్నారు. బుధవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఈ బయ్యారం గ్రామానికి చెందిన శ్రావణి అనే గర్భిణి రాగా సాధారణ ప్రసవం జరిగిందని , ఆడ శిశువు జన్మించిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యురాలు తెలిపారు. పాప బరువు 2.8 కేజీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు సరిత ,రాజ మనోహరి పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోండి

- **విలేజ్ లెవెల్ ఎంటర్ప్రైట్కనర్ దేవి**




**తరంగాలు-పినపాక**

దేశంలో ప్రధా నమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగిం చుకో వాలని విలేజ్ లెవెల్ ఎం టర్ప్రైనర్ దేవి మంగళవారం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూ పాలపట్నం పంచాయతీలో వివిధ కుల వృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన కల్పిస్తూ, వారి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కేంద్ర ప్రభుత్వ పథకమని వివిధ కుల వృత్తులు చేసుకునేవారు, వ్యాపారాల అభివృద్ధి కొరకు దరఖాస్తులు చేసుకుంటారని తెలిపారు. స్టేజ్ వన్ లో పంచాయతీ కార్యదర్శి ఆమోదించవలసి ఉంటుందని, ఎమ్మెస్ఎంఈ వాళ్లు 5 రోజులు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, ఎన్నికైన అభ్యర్థికి కేంద్ర ప్రభుత్వం నుండి 15వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యాపార అభివృద్ధి కోసం బ్యాంకుల నుండి లక్ష రూపాయలు రుణం పొందవచ్చని తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని దేవి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భూపాలపట్నం కార్యదర్శి చంద్రకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**తరంగాలు-భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**



గ్రామ పంచాయితీల పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో బాగంగా ఫిబ్రవరి 8వ తేదీన యువత, మహిళలు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అధికారులతో శ్రమదానం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించాలని చెప్పారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలన్నారు. రహదారులపై చెత్తకుప్పలు, మట్టి దిబ్బలను తొలగించి పరిశుభ్రం చేయాలనీ కలెక్టర్ పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మయ్య**

**తరంగాలు-నర్సంపేట**



కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ సమ్మెను దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపులో భాగంగా ఈ సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో గద్దెదించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రజలకు పిలుపునిచ్చారు ఈరోజు నర్సంపేట మండలం ఇటుకల పల్లి గ్రామంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాల పంపిణీ చేస్తూ కరపత్రాల ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిపోతున్నదని 10 సంవత్సరాల కాలంలో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజల భాగస్వామ్యంతో నిర్మించుకున్న వ్యవస్థలను ప్రభుత్వ రంగ సంస్థలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాశనం చేసిందని అందులో భాగంగానే బ్యాంకింగ్ ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ రైల్వే బొగ్గు తదితర సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు ఈ ప్రభుత్వం ఆరాధత్వం చేసిందని అలాగే దేశంలో కార్మికుల కనీస వేతన చట్టాన్ని ఇప్పటివరకు సవరించలేదని కార్మికుల కోసం గత ప్రభుత్వాల హయాంలో ఎన్నో పోరాటాల ఫలితంగా అనేక చట్టాలను జీవోలను సాధించుకుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కార్మికులకు వారి హక్కుల కోసం ఏర్పడ్డ చట్టాలను ఈ ప్రభుత్వం రద్దుచేసి ఎనిమిది గంటల పని దినాన్ని మార్చి 12 గంటలకు పార్లమెంటు సాక్షిగా చట్టం చేసిన ఒక దుర్మార్గమైన ప్రభుత్వం ఈ దేశంలో కొనసాగుతుందని ఆయన అన్నారు అలాగే ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ చట్టాన్ని సవరించి దీనికి కేటాయించాల్సిన లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ను ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 వేల కోట్లకే కుదించి ఆ కేటాయించిన డబ్బులను కాంట్రాక్టు కాంపొండెంట్ పండు కింద కాంట్రాక్టర్లకే ఆ డబ్బులను వర్తించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించడం వల్ల గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోయిందని కొద్దిమంది మాత్రమే ఈరోజు ఉపాధి హామీ పని చేస్తున్నారని వారికి కూడా సరైన వేతనం ఇవ్వకుండా ఉపాధి హామీ పనిని దేశవ్యాప్తంగా మొత్తం ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ ప్రభుత్వం నిధుల కేటాయింపు చేస్తున్నదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ప్రజలపై ఉందని ఆయన అన్నారు ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు ఈ ప్రభుత్వం చేస్తున్న సందర్భంలో దేశవ్యాప్తంగా 13 నెలలపాటు ఢిల్లీ సరిహద్దుల్లో లక్షలాది మంది రైతులు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి 7o2 మంది రైతులు చనిపోతే గాని ఆ చట్టాన్ని ఈ ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు తప్ప రాబోయే రోజుల్లో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేసే పని బిజెపి చేయదనే గ్యారెంటీ ఏమీ లేదని అందుకని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఆ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తన మన తత్వ ఎజెండాతో ప్రజల్లో మత మూఢవిశ్వాసాలను ప్రజల్లో పెంచడం కోసం ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఈ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయడం లేదని ఆయన అన్నారు దేశంలో నిరుద్యోగులు వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని కానీ ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో కోట్లాది పోస్టులు ఖాళీ ఉన్నాయని ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాల్సిన ఈ ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థను ఏర్పాటు చేయలేక పోయిందని గత ప్రభుత్వాలు నిర్మించిన నిర్మించుకున్న వ్యవస్థలపై ఆధారపడి పని చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు గత స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంబడే అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి విద్యుత్తు సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి కనీస వేతనం 26000 మరియు పెన్షన్ 10000 అందరికీ చెల్లించాలి ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలి ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి 200 కు పని దినాలు పెంచాలి రోజుకు కనీస వేతనం 800 ఇవ్వాలి ధరల పెరుగుదలను అరికట్టాలి ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యవసర వస్తువులను కేంద్రం ప్రజలకు అందించాలి అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి పోడు సాగు చేసుకుంటున్నా వారందరికీ పట్టాలు ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలన్నీ భర్తీ చేయాలి 2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల జరుగుతున్న 16 సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల బాధ్యులు బాస్కె మొగిలి పెండ్యాల సారయ్య సారంగం దెసిన రాములు రైతు సంఘం నాయకులు ఎస్కే అన్వర్ చిలక సారంగం జన్నుసారంగం జన్ను మల్లేష్ సాంబయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన

- **విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కె.అజయ్‌కుమార్**

**తరంగాలు-ఖమ్మం జిల్లా ప్రతినిధి**

సాంప్రదాయ కులవృత్తులను లాభదా యకంగా మార్చడం తో పాటు వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటున ందించేం దుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద కులవృత్తి,చేతివృత్తి కళాకారుల సంక్షేమానికై అమలు చేస్తున్న పథకాన్ని లబ్ధిదారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం నగరం టిటిడిసి సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, మంగళి, రజక, వడ్డెర, ఔసలి, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తుల పై ఆధారపడి జీవించేవారంతా ఈ పథకం ఆర్థికసాయానికి అర్హులన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ రేషన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలతో సీఎస్సీ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. అవగాహన సదస్సులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ధిదారునికి మొదటి విడతలో రూ.లక్ష రూపాయలు రుణం మంజూరు ఉంటుందని, నిర్ణీత వ్యవధిలో చెల్లించిన వారికి తిరిగి రూ.2 లక్షల రూపాయలు రుణం అందించడం జరుగు తుందన్నారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ బాలానగర్ డిఎఫ్ఓ శివ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం యొక్క ప్రాముఖ్యత మరియు పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు లబ్దిదారులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే విధానం గురించి చేతి వృతదారులకు కళాకారులకు అవగాహన కల్పించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమ న్నారు. సమావేశం అనంతరం సదస్సులో



పాల్గొన్నవారి సందేహాలను సంబంధిత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి 400 మంది కళాకారులు హాజరయ్యారు. కె. శివరామ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పథకంపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. స్కీమ్‌లో నమోదు చేసుకోవ డానికి దశలవారీ విధానాన్ని వివరి ంచారు. ఈసమావేశంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి నవీన్, ఎల్‌డిఎం శ్రీనివాస రెడ్డి, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ వెంగమ్మ, మున్సిపల్ అధికారి సుజాత,బ్యాంకుఅధికారులు పాల్గొన్నారు.

## అనంద్ కుమార్‌కి ఎంపి టికెట్ కేటాయించాలి

- **పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాల పాస్టర్స్ డిమాండ్**
- **క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి అంటే పార్లమెంట్ లో మన గొంతు వినిపియాలి**



**తరంగాలు-పరకాల**

క్రైస్తవ సమాజానికి న్యాయం జరగాలంటే పార్లమెంట్లో గొంతు విప్పే నాయకుడు ఆనంద్ కుమార్ మాత్రమే అని పాస్టర్స్ అన్నారు. ఆనంద్ కి కాంగ్రెస్ టికెట్ కేటాహిస్తే భారీ మెజారిటీ తో గెలిపిచ్చుకుంటాం. పరకాల పట్టణ బీసీ కాలనీలో బెతిస్థ ప్రధానమందిరము లో పరకాల నియోజకవర్గం లోని పరకాల మండల అధ్యక్షుడు ఆర్. మోజెస్ పాస్టర్ ఆధ్వర్యంలో ఫెలో షిప్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి సెయింట్ పాల్ స్కూల్ అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఆస్పరెంట్ ఎంపీ ఆనంద్ కుమార్ నీ పాస్టర్స్ ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క సమావేశం లో ముఖ్య అతిధిగా హాజరై ఆనంద్ కుమార్ మాట్లాడుతూ. క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి అంటే పార్లమెంట్ లో మన గోంతు వినీపియాలి, మన వ్యవస్థ రాజకీయంతో ముడిపడి ఉంది. రాజకీయాలు మనకు ఎందుకులె అని సాకు నుంచి విముక్తి పోందుతాం. రాజకీయంగా క్రైస్తవులు ఎదిగినప్పుడే మన గొంతు పార్లమెంట్లో వినిపించి క్రైస్తవులను కాపాడుకోగలం,సువార్తను ప్రకటించగలం, ఇప్పుడు జరుగుతున్న పరిస్థితులను క్రైస్తవుడిగా ఆలోచించండి క్రైస్తవుల గురించి జరుగుతున్న దాడుల గురించి సువార్తను అడ్డుకుంటున్న మతోన్మాదుల గురించి మాట్లాడానికి మన హక్కులు మనకు దక్కాలంటే పార్లమెంట్ ఒక క్రైస్తవ సమాజానికి అవకాశం ఇవ్వాలి అని అన్నారు. ప్రభువు ఆశీస్సులతో అంత మంచే జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేసారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్, పోలేపక ఇమ్మానియేల్, లాజరస్, పరకాల మండల సెక్రటరీ బొచ్చు సల్మన్, సంగెమ్ మండలం సెక్రటరీ చంద్ర శేఖర్, నడికూడ మండల ప్రెసిడెంట్ జయరాజు, అనంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఝూన్సీ రెడ్డి సేవలు అభినందనీయం

**తరంగాలు-పెద్ద వంగర**

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సేవలు అభినందనీయం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం పెద్ద వంగర మండల హెడ్ క్వార్టర్ లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచు కానుకగా చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి వచ్చిన వైద్యం అందుతుందని "ప్రజల్లో నమ్మకం కలగాలి"





- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- రూ.60లక్షలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**

అర్ధరాత్రి వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందుతుందని,ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలగాలని,ఈ దిశగా మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మంత్రి పర్యటనలో, రూ. 20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె దవాఖాన, రూ. 20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ళ గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావాల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. అభయహస్తం క్రింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ క్రింద వైద్య ఖర్చు రూ. 10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో 2 కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు, హామీ మేరకు మిగతా కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చిన, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా 6 గ్యారంటీలను లబ్ధిదారుల గుమ్మానికి పంపించే బాధ్యత చేపడతామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, మహిళలకు రూ. 2,500 పెన్షన్, రూ. 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని, ఇచ్చిన తెలంగాణ ను కాపాడుకుంటామని మంత్రి అన్నారు.అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, పాఠశాల కాంపౌండ్ ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. మన పిల్లలకు ఎలా చదివించాలని తపన పడతామో, అలాగే పాఠశాల విద్యార్థులను చదివించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు నియోజకవర్గం మొత్తంగా ఒకే కార్యాచరణ చేసి, సురక్షితమైన త్రాగునీరు




అందించుటకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యాంసన్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం వాగ్దేవి కాలేజ్ ఆడిటోరియంలో సూపర్ సింగర్స్ సెలక్షన్స్



**తరంగాలు-హన్మకొండ ప్రతినిధి**

బుధవారం రోజు హనుమకొండ బాలసముద్రం లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు జరగబోయే సూపర్ సింగర్స్ సెలక్షన్స్ ను విజయవంతం చేయాలని కోరారు.కాకతీయ మ్యూజికల్ క్లబ్ - వరంగల్, శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ హన్మకొండ వారి సంయుక్త ఆధ్వర్యంలో సూపర్ సింగెర్స్ సెలక్షన్స్ అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వర రావు గౌరవార్థం వారి 50వ వర్ధంతి సందర్భంగా తేదీ 11/2/2024 - ఆదివారం రోజున సమయం 9:00 - 5:00 మధ్యన వాగ్దేవి కాలేజ్ ఆడిటోరియం,నయీంనగర్, హన్మకొండలో జరిపించబోయే "కాకతీయ మ్యూజికల్ క్లబ్ వరంగల్" , "శ్రీ సాయి మీరా కల్చరల్ సొసైటీ హన్మకోండ" వారి ఉమ్మడి జిల్లాల సంయుక్త అధ్వర్యంలో ఎ ఎన్ ఎస్ 24 టి వి మీడియా పార్టనర్ ద్వారా 700 మంది గాయని, గాయకులు వయస్సు 9 స.. 80ం స.. వయస్సు గల కళారాదకులచే స్వర కల్పన చేసిన సుమధుర సినీ గేయాలు,పాటలు, పద్యాలు,దండకాలు, యక్షగానాలు, ప్రైవేట్ గీతాలు, పద్యఘట్టాలు బగవద్గీత శ్లోకాలన్నింటిని ఇరువురి సంస్థల ఆధ్వర్యంలో స్వర్గీయ ఘంటసాల మాస్టారు పాటల పోటీలు,కాంపిటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. కావున అట్టి కాంపిటీషన్ పోటీ ఇదివరకు జరిగిన పాడుతా తీయగా,స్వరాభిషేకం వంటి గొప్ప పరంపర మాదిరిగా స్వర్గీయ ఘంటసాల మాస్టారు స్వరయుగం ఒక స్వర్ణయుగం గా భవిషత్ తరాలవారికి, ప్రస్తుత తరాలవారికి అలనాటి తరాల వారికి ఘంటసాల స్వరం- తెలుగు వారికి వరం అనే గొప్ప విలువలు గల సంగీత,సాహిత్యంతో అందించాలనే తపనతో ఉత్తమ గాయని,గాయకులచే ఐడల్ గాంధర్వ అనే ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ - హైదరాబాద్ వారి సెలక్షన్ ద్వారా ఉబయ రాష్ట్రాలలో లో ఐడల్ గాంధర్వ లైవ్ ఎపిసోడ్స్ కొరకు మొట్టమొదటిగా మా నిర్వహణలో ఈ కార్యక్రమంలో ఉత్తమ గాయనీ గాయకులను ఎంపిక చేయబోతున్నారు.అట్టి గొప్ప కార్యక్రమానికి ఆసక్తి గల సింగెర్స్ వెంటనే 9949439268 నెంబర్ ను సంప్రదించి ఫ్రీగా రిజిస్టర్డ్ చేసుకో గలరు.అలాగే అంత గొప్ప ప్రోగ్రాం లో పాల్గొన్న ప్రతి గాయని గాయకులు ప్రోత్సాహక సర్టిఫికేట్,మొదటి,రెండవ,మూడవ, కన్సోలేషన్ ప్రైజెస్ స్థానిక వరంగల్ వెస్ట్ ఎం ఎల్ ఎ చేతుల మీదుగా ప్రదానం చేయబడునని,తదనంతరం ఐడల్ గాంధర్వ వారి సెలెక్ట్ అయిన సూపర్ సింగెర్స్ పేర్లు వెంటనే డా.శరత్ చంద్ర - గానకళప్రపూర్ణ చే ప్రకటించిబడును.ఇంత గొప్ప అవకాశాన్ని గాయని, గాయకులు సద్వినియోగ పరచుకొనగలరని విజ్ఞప్తి. ఈ మధ్యే ప్రారంభ అయిన "కాకతీయ మ్యూజికల్ క్లబ్ వరంగల్" వారి యొక్క క్లబ్ లో 64 రకాల ఫైన్ ఆర్ట్స్ కళాకారులు శాశ్వత సభ్యత్వం స్వీకరించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగు రఘుపతి నేత కే ఎం సీ కళాకారుల క్లబ్ - ఫౌండర్ వర్కింగ్ ప్రెసిడెంట్, వెనకపల్లి తిరుపతయ్య కే ఎం సీ కళాకారుల క్లబ్ - అద్యక్షులు,మహ్మద్ సిరాజుద్దీన్ కే ఎం సీ కళాకారుల క్లబ్ - గౌరవ అధ్యక్షులు, బిటవరం శ్రీమన్నారాయణ కే ఎం సీ కళాకారుల క్లబ్ - చీఫ్ సెక్రటరి,నల్ల లక్ష్మీనారాయణ కే ఎం సీ కళాకారులు క్లబ్ - కోశాధికారి,తదితర కార్య వర్గం...కర్నకంటి పోతన చారి , సొసైటి యొక్క అద్యక్షులు, కళాకారుల క్లబ్ ఉపాద్యక్షులు,కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**



జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో తీర్థాల జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మార్చి 7 నుండి 11 వరకు 5 రోజులపాటు తీర్థాల జాతర జరుగనున్నట్లు తెలిపారు. సుమారు 5 నుండి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. గతం కంటే గొప్పగా జాతర జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ శివారులో పార్కింగ్ కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరిపోను ఉన్నట్లు, అదనంగా అవసరానికి త్రాగునీరు నిల్వచేస్తామన్నారు. త్రాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత త్రాగునీరు అందించనున్నట్లు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్ డ్యామ్ నుండి పంపే ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసీ నుండి 28 బస్సులు నడుపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బస్సులు, ట్రిప్పులు పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, పెద్ద పెద్ద మొక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గొల్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి, ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కళ్యాణమండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని ఆయన అన్నారు. 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నదికి కరకట్ట వదిలి, డబుల్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, రూరల్ ఏసిపి బస్వారెడ్డి, పీఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ గౌరీశంకర్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 281వ రోజు అన్నదానం



**తరంగాలు-వరంగల్ జిల్లా ప్రతినిధి**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన కీ.శే గుండపు రాఘవులు ( 8వ వర్ధంతి ) సందర్భంగా వారి కుమార్తె బజ్జూరి భారతి,మనుమడు- మనుమరాలుదివ్య - గంగాధర్ , అనన్య,విహాన్షి కుటుంబ సభ్యుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్ , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 281వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్తె బజ్జూరి భారతి, మనుమడు - మనుమరాలు దివ్య - గంగాధర్ , అనన్య , విహాన్షి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు( స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ గార్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్నా యం ఎల్ ఏ లక్ష్మారెడ్డి

**తరంగాలు-మిర్యాలగూడ ప్రతినిధి**



తడకమళ్ళ గ్రామంలో, మరియు యాద్గరిపల్లి గ్రామాలలోలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ ఆర్ పాల్గొన్నారు.. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య కార్మికులతో కలిసి నాలువాలు తీసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది .. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామం పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుంది .. ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు.. దోమలు నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఒక్కటే మార్గం కావున ప్రతిఒక్కరూ అధికారులు , పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా బాధ్యతయుతంగా ఉండి గ్రామాన్ని పరిశుభ్రంగా చేయాలి అన్నారు.. త్వరలోనే పరిశుభ్రంగా ఉంచుకునే ఉత్తమ గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామానికి మా నుంచి ప్రత్యేక బహుమతి కూడా అందజేయడం జరుగుతుంది అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, యంఆర్ఓ, యంపిడిఓ, యంపిటిసి, లు సర్పంచులు, గ్రామ కార్యదర్శిలు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆన్లైన్‌లో వనదేవతలకు ఎత్తు బంగారం

- జాతరకు వెళ్ళలేని భక్తుల కోసం బంగారం గద్దెల వద్ద సమర్పించే సేవలకు శ్రీకారం...
- యాప్ ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ





**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:** ఆన్లైన్‌లో వనదేవతలకు ఎత్తు బంగారం సమర్పించే సేవలకు మంత్రి కొండా సురేఖ శ్రీకారం చుట్టారు.జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే శ్రీ సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడాన్ని భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్సైట్ లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి సురేఖ పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క సారాలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ (ఆన్లైన్, ఆఫ్ లైన్), టి యాప్ ఫోలియో (ఆన్లైన్), పోస్టల్ డిపార్ట్మెంట్ల (ఆఫ్ లైన్) ద్వారా ఎవరి పేరు మీదైతే బంగారం సమర్పించాలనుకుంటున్నారో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తున్నది. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6 వేల కేంద్రాలు) ఈ సేవలను అందిస్తాయి. దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుంది.బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లించినట్లైతే, పోస్టల్ డిపార్ట్ మెంట్ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాల తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య
- ఎల్ సి ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :** ఈవీఎం యంత్రాల మొదటి దశ తనిఖీలు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు నర్సంపేట,వర్ధన్నపేట నియోజకవరాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఎన్నికల కమిషన్ చే పంపబడిన ఈసిఐఎల్ ఇంజనీర్లతో పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగుతున్న ఎఫ్ ఎల్ సి ను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఈవీఎంల చెకింగ్ చేస్తున్న తీరును నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్లు,భద్రత సిబ్బంది, బ్యారికేటింగ్ తదితరాలను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇవిఎం ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఏ దశలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ,తాసిల్దారులు నాయబ్ తహసిల్దార్లు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 13వ తేదీ నుంచి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్

- జిల్లాలో 49 వెరిఫికేషన్ టీం లు ఏర్పాటు
- వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వి.వాసంతి



**తరంగాలు /వరంగల్ ప్రతినిధి** ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు జిల్లాలో మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహిండం జరుగుతుందని జిల్లా విద్యశాఖ అధికారి వి. వాసంతి తెలిపారు. అలాగే ఇట్టి పరీక్షలకు సంబంధించి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ను ఈ నేల 13వ తేదీ నుంచి నిర్వహించడం జరుగుతుందని, ఈ వెరిఫికేషన్ కోసం జిల్లాలో 49 వెరిఫికేషన్ టీం లను మండలాల వారీగా నియమించామని,ఈ టీంలు 13వ తేదీ నుండి పాఠశాలలను సందర్శించుతారని, కావున ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ ఇంటర్నల్ మార్క్స్ రిజిస్టర్లు, రికార్డులు సిద్ధం చేసుకుని వెరిఫికేషన్ టీం వారికి పర్యవేక్షణ నిమిత్తము సమర్పించాలని తెలిపారు. ఇంటర్నల్ మార్క్స్ సంబదిత website (https://www.bse.telangana.gov.in) నందు ఈ నేల 22వ తేదీ నుండి 29వ తేది వరకు అప్లోడ్ చేయాలని సూచించారు. కావున ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ 20వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని తెలిజేశారు.

# ఎస్ఆర్ కంపెనీ ఆధ్వర్యంలో ఒట్టేర ఆకాయ్ మిరప తోట పరిశీలన



**తరంగాలు /నడికూడ:** నడికూడ గ్రామంలో కంపెనీ కో మైఖేల్ బ్రెబియా మరియు సిపిఓ శిబు ఆనందరాజన్, కంపెనీ ప్రతినిధి హానిష్ మిరప పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎస్ ఆర్ కంపెనీ ప్రతినిధి రామారావు, సుమన్ రావు, కిరణ్ రావు, రైతులు శ్రీధర్ రావు, తిరుమల రావు, తిరుపతి రావు, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గిరివికాసం పథకం అమలుకు ప్రత్యేక చర్యలు

- సాగు నీటివసతి లేని ఐదు ఎకరాల గిరిజన రైతులకు బోర్లు,మోటర్లు మంజూరు చేస్తున్న ప్రభుత్వం
- ఈ పథకంలో 85 మంది రైతులకు బోరుబావులు, విద్యుత్ మోటార్లు మంజూరు
- జిల్లాకు కోటి 88 లక్షలు నిధులు మంజూరు
- మొత్తం 534 ఎకరాల్లో గిరి వికాస పథకం అమలకు శ్రీకారం
- 216 లబ్ధిదారులకు ఒక కోటి 32 లక్షల రూపాయల ఖర్చు చేశాం
- వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**తరంగాలు/వరంగల్ ప్రతినిధి:** జిల్లాలో గిరివికాసం పథకం అమలుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మంది రంలో గిరి వికాసం పథకం అమలుపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గిరి వికాసం పథకం అమలులో భాగంగా గిరిజన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సాగు నీటివసతి లేని ఐదు ఎకరాలు కలిగిన గిరిజన రైతులకు ప్రభుత్వం బోరుబావులు, విద్యుత్ మోటార్లను మంజూరు చేస్తుందని తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో ఈ పథకం ద్వారా 85 మంది రైతులకు బోరుబావులు,విద్యుత్ మోటార్లు మం జూరు చేయడం జరిగిందని,గిరిజన ప్రాంతాల రైతులకు అవగాహన కల్పించి ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందేలా అధికారులు కృషి చేయా లని సూచించారు. ఇందులో కోటి 88 లక్షల నిధులు మంజూరు కాగా మొత్తం 534 ఎకరాల్లో గిరి వికాస పథకం అమలకు శ్రీకారం చుట్టామని, 216 లబ్ధిదారులకు ఒక కోటి 32 లక్షల రూపాయల ఖర్చుచేసి రైతుల పోలాలకు బోర్లు వేయించడం, బార్లు తవ్వించడం చేశామని అన్నారు. ఇంకను మిగిలి ఉన్న 30 లక్షల నిధులతో బోర్లు ఉన్న రైతులకు విద్యుత సౌకర్యం కల్పిస్తూ గిరిజన రైతులకు ప్రయోజనం చేకూర్చడం జరుగుతున్నదని, మొక్కలు, స్టంప్‌లు, బండరాళ్లు మొదలైన వాటిని తొలగించడం ద్వారా బంజరు భూములను సాగు భూములుగా మార్చాలని అన్నారు.రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ అర్పణ, డిఆర్ డిఓ పిడి సంపత్ రావు, ట్రాన్స్కో ఎస్సీ మధుసూదన్ ,గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, ఎఫ్ ఆర్ఓ రవి కిరణ్,గ్రౌండ్ వాటర్ హైడ్రాలజిస్ట్ రవి డిఆర్డిఎ టెక్నికల్ విభాగం అధికారి సురేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**తరంగాలు /వరంగల్ ప్రతినిధి:** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కొరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కొరకు ప్రతిపాదనలు సమర్పించుకున్న ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్,స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ ప్రత్యేకాధికారిగా ఏవో రామ్ నర్సయ్య



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఏవో రామ్ నర్సయ్య బుధవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ప్రియాంక ,ఎంపిటిసి మరుపట్ల సురేష్ ఏవో రామ్ నర్సయ్య కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సృజన రాములు,మాజీ ఉప సర్పంచ్ మంజుల అనిల్,ఫీల్ అసిస్టెంట్ లావణ్య ,అంగన్వాడి రజిత, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**తరంగాలు /వరంగల్ ప్రతినిధి** ఈ నెల 9 వ తేదీ వరంగల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన "ప్రధాన మంత్రి విశ్వకర్మ" పథకంపై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పథకం సాంప్రదాయ, అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేసే వారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యం, వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయుటకై వారికి వృత్తి పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ పథకం ఉపయోగపడు తుందని తెలిపారు.ఈ సదస్సులో వివిధ సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొనున్నరని కమ్మరులు,స్వర్ణకారులు కుమ్మరులు,వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ తగ్గింది

- వచ్చే ఎలక్షన్లో మళ్ళీ బి.ఆర్.ఎస్ అధికారం లోకి రావడం ఖాయం...
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి...



**తరంగాలు ప్రతినిధి/జనగామ:** అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకి తగ్గిపోతుం దని,వచ్చే ఎలక్షన్ లో మళ్ళీ బి.ఆర్.ఎస్ అధికారం లోకి రావడం ఖాయమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.బుధవారం జనగామ శ్రీ ఉషోదయ ఫంక్షన్ హాల్ లో జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ ఉపముఖ్యమంత్రి ,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి మాట్లాడు తూ...బి.అర్. ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోయినా కృంగి పోవాల్సిన అవసరం లేదు, గెలుపోటములు సహజమన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన పనులు కళ్ళముందే కనపడుతున్నాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ పెట్టిన హామీలు వీలు కానీ హామీలు ఆరు గ్యారెంటీ పథకాలు అన్నారు, కానీ అవి 420 పథకాల హామీలన్నారు. రేవంత్ మాట మీద నిలబడేవాడైతే 100 రోజుల్లో పెట్టిన హామీలు అమలు చేసి ఓటు అడగాలన్నారు.

ముఖ్యమంత్రి అయినాక తొలి సంతకం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతుబరోసా కింద 15000 రూపాయల రైతు బంధు ఇస్తామన్న హామీ ఇంకా అమలు కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ఆలోచన లేక, అర్థం కాక ఆగమాగమై మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడి గా ఉన్నప్పుడు ఎలా మాట్లాడుతున్నారో ఇప్పుడూ అలాగే మాట్లాడటం బాధాకరం అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడాలంటే ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది ఒక్క బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలి. కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బోడకుంట్ల వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, సుమారు 2000 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- గ్రామ పంచాయతి ప్రత్యేకాధికారులతో సమీక్షా సమావేశం...
- నిబద్దతతో పని చేసే ప్రతి అధికారికి నా ప్రోత్సాహం ఉంటుంది...
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి....





**తరంగాలు ప్రతినిధి/స్టేషన్ ఘనపూర్:** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయం లో అర్.డి.ఓ రామ్మూర్తి అధ్యక్షతన పంచాయతీరాజ్ మరియు గ్రామ పంచాయతి స్పెషల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మాట్లాడుతూ అధికారులు, వివిధ శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.ఘనపూర్ మండల కేంద్రం లో సైడు కాల్వలు అపరిశుభ్రంగా ఉన్నాయని, ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద చట్ట విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయలని, నాణ్యత గల డివైడర్ లను ,మరియు సెంటర్ లైటింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు.వాటి ప్రతిపాదనలు తయారుచేయాలన్నారు. అంబెద్కర్ విగ్రహం నుండి శివునిపల్లి కి వెళ్లే దారి పూర్తిగా దెబ్బతిన్నది దానిని మరమ్మత్తు చేయాలని ఆర్%డ%బి అధికారులకు సూచించారు. అలాగే.. అండర్ రైల్వే బ్రిడ్జి క్రింద సీసీ రోడ్డు మరమ్మతులు కూడా చేయాలన్నారు.శివునిపల్లి మరియు ఘనపూర్ మార్కెట్లను ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు.సర్వీస్ రోడ్ల పైన మెట్లు, ర్యాంపులు కడుతున్నారని, దానివల్ల వాహనదా రులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. సర్వీస్ రోడ్డు మీద ఉన్న ట్రాన్స్ఫార్మర్, ఇతరత్ర వాటిని మరొక ప్రదేశానికి షిఫ్టింగ్ చేయాలన్నారు.అదేవిధంగా బస్టాండ్ ప్రాంతం లో ఖాళీగా ఉన్న 2 ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని ఆర్టీసీ అధికారులతో చర్చించి స్టేషన్ ఘనపూర్ కి మంజూరు అయిన 100 పడకల ఆసుపత్రిని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణలో మరియు శివునిపల్లి ట్రాక్ క్రింద కమ్యూనిటీ టాయిలెట్ ల ఏర్పాటు చేయాలని,మండల స్థాయి అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి సమాచారం తో ఉండాలన్నారు. నిబద్దత తో పని చేసే ప్రతి అధికారి కి నా ప్రోత్సాహం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి సీట్ కేటాయించాలి

- ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షి ని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షి,మంత్రి జూపల్లి, ఏమ్మెల్సీ మహేష్ కుమార్గౌడ్ ,ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ శర్మ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ ఎంపి సీట్ కేటాయించాలని కోరారు .సానుకూలంగా స్పందించిన అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సమావేశంలో భాగంగా డాక్టర్ రామకృష్ణ వరంగల్ ఎంపీ ఎన్నికలలో తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ తన బయోడేటాను అందజేయడం జరిగింది. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మీద పూర్తి నమ్మకం ఉందాన్నారు.విద్యార్థి దశ నుండి పార్టీ కోసం కష్టపడుతూ వచ్చానని పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లనీ గుర్తించాలని , పేద బడుగు బలహీన ప్రజలకి సేవచేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు.





# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చి దిద్దుదాం... బావి తరాలకు కాపాడుకుందాం...**





**తరంగాలు/కేసముద్రం/:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం బుధవారం కేసముద్రం విలేజ్ లో డి ఎల్ పి ఓ గంగాభవాని, కేసముద్రం గ్రామ పంచాయతీ ప్రత్యేక పాలనాధికారి ఎంపీడీవో రవీందర్రావు, ప్రత్యేక పారిశు ద్ధ్య కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సిబ్బందితో పారిశు ద్ధ్య పనులు జరిపించడం జరిగింది. గ్రామంలోని ప్రతి వీధిలోను రోడ్లను చెత్త లేకుండా శుభ్రం చేయించడం అలాగే డ్రైనేజీ మురికి కాలువలు పేరుకుపోయిన చెత్తను తీయడం, కాలువల వెంట పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం 8 రోజులపాటు ఉంటుందని గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని భావితరాలకు కాపాడుకోవటం ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా అందరూ సహకరించాలని, గ్రామంలో మత్తు పదార్థాలను నిషేధించాలని, జనాలు రద్దీగా ఉండే ప్రాంతాలలో మరియు పాఠశాలలు, దేవాలయాలు, అంగన్వాడి ఆరోగ్య కేంద్రాలు, మార్కెట్, బస్టాండ్ ప్రాంతాలను ప్రతిరోజు శుభ్రపరచే విధంగా పనులు ఉంటాయని, ఎనిమిది రోజులు జరిగే ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో గ్రామంలోని అన్ని సమస్యల పరిష్కరించే విధంగా పాలన జరుగుతుందని ప్రత్యేక గ్రామపంచాయతీ పాలన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ మధు నాయుడు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను ప్రారంభించిన

# అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మయురిసెంటర్ పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఖమ్మం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలతో ఏర్పాటుచేసిన శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శన ను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరిగింది . ఈనెల 28వ వరకే ఉంటుందని ప్రతిరోజు ఉదయం గం౹౹ 10-00 ల నుండి రాత్రి గం౹౹ 9-00 ల వరకు తెరవబడి ఉంటుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కంభంపాటి పద్మజ శ్రీనివాస్ కోరారు . ఉత్పత్తిదారులచే నేరుగా తయారీ మరియు అమ్మకలు జరుగుతాయని అన్నారు . పోచంపల్లి , మంగళగిరి చీరాల శారీస్ %ఽ% డ్రస్ మెటిరియల్స్ కలంకారి శారీస్ %ఽ% మెటీరియల్స్ ఉప్పాడ , నారాయణపేట , గద్వాల్ , మాధవరం , ధర్మవరం , పట్టుశారీస్ , కాశ్మీరీ శారీస్ , కాశ్మీరీ డ్రెస్ మెటీరియల్స్ , బెంగాలి కాటన్ , ప్యాన్సి డ్రస్ మెటీరియల్స్ , బాగల్పూర్ శారీస్ %ఽ% డ్రెస్ మెటీరియల్స్ , కలకత్తా జామ్ ధానీ వర్క్ శారీస్ , కాంత వర్క్ ధారీస్ %ఽ% డ్రస్ మెటీరియల్స్ , బంధినీ శారీస్ %ఽ% లెహెంగాస్ %ఽ% గాగ్రాస్ , బంజారా బ్లౌజ్ పీసెస్ , లక్నో చికాన్ టాప్స్ , %ఽ% వర్కు శారీస్ , బెంగాలీ కాటన్ శారీస్ , వరంగల్ , టవల్స్ , తిరుపూర్ టీ షర్ట్స్ , నైట్ పాంట్ , లుగీలు , డోర్ మ్యాట్స్ , కార్పెంట్ , దుప్పట్లు , జైపూర్ బెడ్ షీట్స్ , మీరట్ బెడ్ షీట్స్ , ఖాదీ వస్త్రములు , దివాన్ సెట్స్ , కర్టన్స్ , సోఫాకవర్స్ , మొదలైన వస్తువులతో పాటు కొండపల్లి , ఏటికొప్పాక చెక్కబొమ్మలు , హైదరాబాద్ మంచి ముత్యములు , సారంగపూర్ ఉడెన్ వేర్ , బ్లాక్ మెటల్ , వైట్మెటల్ , 1 గ్రామ్ గోల్డు జ్యువెల్లరీ , వెండి , ఇత్తడి పూజా వస్తువులు , జ్యూట్ బ్యాగులు , లెదర్ బ్యాగులు , జైపూర్ బ్యాంగిల్స్ , మైసూర్ అగర్ బత్తీలు , మైసూర్ రోజ్ వుడ్ , పూటా సామాగ్రి , కాశీ రుద్రాక్షలు కూడా లభించును అని తెలియజేశారు.

# మేడారం జాతర విజయవంతానికి సహకరించాలి

- మీడియా ఇంట్రాక్షన్‌లో ములుగు ఎస్‌పి డా.పి శబరీష్ ఐ.పి.ఎస్



**తరంగాలు / హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7:** హనమకొండ జిల్లా దామెర మండలం దుర్గంపేటలోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో మేడారం జాతర-2024 గురించి మీడియా ఇంట్రాక్షన్‌లో ములుగు ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ మాట్లాడారు. జాతర విజయంలో మీడియా మిత్రులదే కీలకపాత్ర అని, జాతర సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేసేది మీడియా ఒక్కటేనని అన్నారు. జాతరలో 14 వేల మంది పోలీసులు, 1000 మంది మహిళా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారని, జాతరలో ఎలాంటి చోరీలు జరగకుండా 500 మంది సీసీఎస్ సిబ్బందితో క్రైమ్ కంట్రోల్ చేస్తున్నామని తెలిపారు. గతంలో జాతరలో పనిచేసిన అధికారుల నే ప్రస్తుతం ఏర్పాట్లకు వినియోగిస్తున్న ట్లు తెలిపారు. 475 సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు తమ వాహనాలను రోడ్లపై పార్క్ చేయవద్దని,గతంలో కంటే 500 ఎకరాల స్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించామని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా పోలీసుల మార్గదర్శకాలను సక్రమంగా పాటించా లని భక్తులకు సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో వనదేవతలను దర్శించుకునేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఆర్ సహాయ సంచాలకులు డిపిఆర్వో పి.లక్ష్మణ్‌రావు, దుగ్గొండి సిఐ కిషన్ మేడారం జాతర మీడియా లైజన్ ఆఫీసర్,సిఐ స్పెషల్ బ్రాంచ్ కిరణ్ మీడియా అధికారులు పాల్గొన్నారు.

# ఓనయీామ్ నగర్ నాలా, బ్రిడ్జ్ పనులను ప్రారంభించిన

# వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి





**.తరంగాలు /హన్మకొండ ప్రతినిధి :**అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం రోజు హన్మకొండ నయీామ్ నగర్ నాలా,బ్రిడ్జ్ పనులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. నయీామ్ నగర్ నాలకు 70.58 లక్షల నిధులు, నయీామ్ నగర్ బ్రిడ్జ్ కి 15 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదయితే చెబుతుందో అది చేసి చూపిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంది.బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఏ రోజు కూడా ప్రజల కష్ట నష్టాలను పాలుపంచుకోలేదు. అభివృద్ధిపై దృష్టి సారించలేదు.వారికి పర్సంటేజీ ల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదు...నాళాలు అక్రమణకు గురి కావడంతో వర్షా కాలంలో వరద భీభత్సం తో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిపోయింది.దీని వల్ల ప్రజలు ఆర్థికంగా దెబ్బతిని మానసికంగా క్రుంగి పోయారు.పర్యాయాలు హన్మకొండ నగరం మునిగిన కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా నయీామ్ నగర్ నాలకు బ్రిడ్జ్ కి శాశ్వత పరిష్కారం చూపలేదు. ఎన్నికల హామీలో నాయిని రాజేందర్ నగర ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు.ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తెసుకెళ్ళి నాలా అభివృద్ధికి నయీామ్ నగర్ బ్రిడ్జ్ కి నిధులు తీసుకు రావడం జరిగింది.వరంగల్ పశ్చిమ నగర అభివృద్ధికి కృషి చేస్తానాని అన్నారు.నగర అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ ఖాన్,కార్పొరేటర్లు శ్రీమాన్,విజయశ్రీ రజాలి మున్సిపల్ డీ ఈ లు ఏ ఈ శ్రీ సత్య సాయి ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ లు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో బాంబ్



**ముంబై:** నాగ్‌పూర్‌లో ఆర్టీసీ బస్సులో బాంబ్‌ను గుర్తించారు. ఈ విషయం తెలిసిన బాంబ్ స్క్వాడ్ వెంటనే ఆ బస్సు వద్దకు చేరుకున్నది. అందులో ఉన్న బాంబును నిర్వీర్యం చేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గణేష్‌పేట బస్ టెర్మినల్ వద్ద రెండు రోజులుగా ఒక ఆర్టీసీ బస్సు నిలిచి ఉంది. గడ్చిరోలి నుంచి వచ్చిన ఆ బస్సులో బాంబు మాదిరి పేలుడు పదార్థాన్ని బుధవారం గుర్తించారు. దీంతో బాంబు స్క్వాడ్‌కు సమాచారం ఇచ్చారు. కాగా, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్ వెంటనే అక్కడకు చేరుకుంది. బస్సులో గుర్తించిన లైవ్ బాంబును సురక్షిత ప్రాంతంలో నిర్వీర్యం చేసింది. పోలీసులు ఈ విషయాన్ని నిర్ధారించారు. దీంతో పెద్ద ముప్పు తప్పిందని తెలిపారు.